# ఐదుగురు యంగ్ గన్స్‌పైనే అందరి ఫోకస్



8

మానేరు జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

28.1.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 279 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం



## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ

## వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

4

భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు.



# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

### వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్షం భేటీ జరిగింది.

4

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

## ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్

## 13న కౌంటింగ్.. అదేరోజు ఫలితం వెల్లడి

- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన... ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని



**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది

మిగతా 2 లో



# నేటినుంచే మేడారం జాతర

## మొదలైన జాతర సందడి

పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం



2

రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

## రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

2



# 8 గంటలపాటు విచారణ



- సీఎంవో నుంచి ఫోన్ నంబర్లున్నచిట్టీలు మీరే పంపారా?
- ఎస్ఐబీలోని చాలామందితో నేరుగా ఎందుకు మాట్లాడారు?
- సంతోష్‌రావుపై సిట్ ప్రశ్నల వర్షం
- కేసీఆర్‌ను టార్గెట్ చేసుకుని ప్రశ్నలు

3

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

3

అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి

కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్

మాజీ ఎంపి సంతోష్‌రావుపై మండిపడ్డ కవిత

# బొగ్గు స్కాం సీబీఐకి ఇవ్వండి

- లేకుంటే కార్మిక పోరాటాలు తప్పవు
- సింగరేణి మాఫియా డాన్ రేవంత్
- పోటీపడి దోపిడీ చేస్తున్న మంత్రులు
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు కేటీఆర్ ప్రతినిధి బృందం వినతి పత్రం
- అరగంట పాటు చర్చించిన గవర్నర్

3



సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

**రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు**

**కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లష్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్ధికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహాణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్దం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు**



**హైదరాబాద్,జనవరి27 :** రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవాన్ని కాపాడేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల అక్రిడిటేషన్ అంశంపై అన్ని పాత్రికేయ సంఘాల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని గతంలో విడుదల చేసిన జీవోలో మార్పులు చేర్పులు చేసి కొత్త జీవోను జారీ చేశామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిగారి కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

# వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం


**టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి**

**వరంగల్,జనవరి27 :** వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మట్టెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

మొదటి పేజీ తరువాయి



ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభంఅవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్ర వరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో తనిఖీలు

**50వేలకు మించి నగదు ఉంటే రశీదు ఉండాలి**

**ఏడీజీ మహేష్ భగవత్ వెల్లడి**

**హైదరాబాద్,జనవరి27 :** మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలోకి దిగాయని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు రవాణాపై పోలీసులు కఠిన నిబంధనలు విధించారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వ్యక్తులు గరిష్టంగా 50,000 వరకు మాత్రమే నగదును వెంట తీసుకెళ్లాలి. రూ.50,000 కంటే ఎక్కువ నగదు ఉంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలి, లేని పక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. పోలీసులు నగదు లేదా ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా రిసీట్ ఇస్తారు. దానిపైనే అప్పీల్ చేసుకునే వివరాలు కూడా ఉంటాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ పోలీసులతో పాటు ఫారెస్ట్ , ఎక్సైజ్ శాఖల నుంచి సుమారు 2,000 మంది అదనపు సిబ్బందిని వినియోగిస్తున్నారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100శాతంవెబ్ కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. హైపర్ సెన్సిటివ్ , క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో నిఘా ఉంచుతారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేసే పక్రియ ప్రారంభమైంది. ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ , పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశాయి.

# నేటి నుంచే మేడారం జాతర

**మొదలైన జాతర సందడి**

**పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం**



**ములుగు,జనవరి27 :** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్మాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9–10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్న వాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

**భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు**

మేడారం మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. 10,441 మంది సిబ్బందిని నియమించి సేవలను విస్తృత పరిచేందుకు ఏర్పాట్లు చేసింది. వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం, వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది. అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. . ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

# వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

**వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్**

భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్దం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు. తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

## అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢఛారి

## కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్

## మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్,జనవరి27 :** తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

## మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు

## అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**సంగారెడ్డి,జనవరి27 :** సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# రాయసముద్రం చెరువును పరిశీలించిన రంగనాథ్

## ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదల ఇళ్ల జోలికి వెళ్లమని హామీ

## వరదముంపు నుంచి చెరువులను కాపాడడమే లక్ష్యమని వెల్లడి

**సంగారెడ్డి,జనవరి27 :** జిల్లాలోని ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించారు. రాయసముద్రం చెరువు పరిశీలనలో భాగంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హైడ్రా గురించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించబడి, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. హైడ్రా రంగంలోకి దిగగానే ఇళ్లను నేలమట్టం చేస్తుందనే భయాన్ని ప్రజల మనసుల్లో నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. నిబంధనల ప్రకారం చెరువుల రక్షణ ముఖ్యం అయినప్పటికీ, సామాన్యులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.చెరువుల విషయంలో హైడ్రా ప్రధాన లక్ష్యం వరద ముప్పును నివారించడం. ఇందులో భాగంగా చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాల పట్ల కఠినంగా ఉండక తప్పదని ఆయన వివరించారు. ఒకవేళ అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉండి, నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంటే.. అలాంటి ఇళ్లను తొలగించడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. అయితే, ఇలాంటి సందర్భాల్లో ఇళ్లను కోల్పోయే వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన ప్రకటించారు. ఒకటి రెండు ఇళ్ల కోసం మొండిగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడాల్సి వస్తుందని, అలాంటి విపత్తును ఆపడమే హైడ్రా ప్రాధాన్యత అని వివరించారు. హైడ్రా తీసుకునే ప్రతి చర్య వెనుక ప్రజా ప్రయోజనం దాగి ఉంటుందని రంగనాథ్ తన పర్యటనలో నొక్కి చెప్పారు. లక్షలాది మంది ఇబ్బంది పడకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అవి ఎప్పుడూ చట్టబద్ధంగా , మానవతా దృక్పథంతోనే ఉంటాయని భరోసా ఇచ్చారు. చెరువుల పునరుద్ధరణ , నాలాల ఆక్రమణల తొలగింపు ద్వారా నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# బొగ్గు స్కాం సీబీఐకి ఇవ్వండి

## లేకుంటే కార్మిక పోరాటాలు తప్పవు

## సింగరేణి మాఫియా డాన్ రేవంత్

## పోటీపడి దోపిడీ చేస్తున్న మంత్రులు

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు కేటీఆర్ ప్రతినిధి బృందం వినతి పత్రం

## అరగంట పాటు చర్చించిన గవర్నర్



**హైదరాబాద్ :** వేలాది కోట్ల సింగరేణి కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించని పక్షంలో సంస్థను కాపాడుకునేందుకు కార్మిక పోరాటాలు అనివార్యం అవుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు. రాష్ట్ర గవర్నర్ తక్షణం స్పందించి ఈ మేరకు కేంద్ర ప్రభుత్వనికి సిఫారస్సుచేసి సింగరేణి సంపదను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంపదను అన్నదమ్ములకుదోచి పెట్టిన రేవంత్ రెడ్డి బావమరిదికి సింగరేణి రాసి ఇచ్చారా అని నిలదీశారు. ప్రజలు రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని 5 పరిపా లించాలని అధికారం ఇస్తే సింగరేణి మాఫియా వ్యవహరిస్తూ తానుదోచుకోవడంతో పాటు బంధువులకు, రువులకు మంత్రులకు దోచి పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులు సింగరేణి సంప దను పోటీ పడి దోచుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సింగరేణి కుంభకోణాన్ని బహిర్గతం చేయడంతో కాంగ్రెస్ పాలకులకు వణుకు ప్రారం భమై సిట్ తో వేధించాలని నోటీసులు ఇస్తున్నా రని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖరారు చేసిన టెండర్లు. ఎన్ని, పిచిన టెండర్ల సంఖ్య, సైట్ విజన్ దరఖాస్తు పెటుకున్న వారు ఎందరు, సర్టిఫికేట్ పొందినవారు. ఎంత మంది అనే అంశాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సోలార్ పవర్) ప్లాంట్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని విచారం వ్యక్తం చేశారు. జిలిటన్ సిక్స్ టెండర్లు, డీజిల్ పంపిణీల్లో అవినీతి జరిగిందని కేటీఆర్ తెలిపారు.

### సింగరేణి అవినీతిపై సీబీఐ విచారణ డిమాండ్

సింగరేణి అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేస్తూ వీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు వినతి పత్రం సమర్పించారు. స్పష్టమైన ఆధారా లున్నాయి విచారణ జరిపించాలని గవర్నరును కోరారు. ఈ సందర్భంగా మనూరు అరగంట పాటు కేటీఆర్ తో కలిసి హరీష్ రావు సింగరేణి బొగ్గు వాసుల కుంభకోణలం, సోలార్ పవర్ ప్లాంట్ల కుంభకోణాన్ని ఆధారాలతో సహా గవర్నర్కు వివరించారు. ఆనం తరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ దేశంలోని ఏబొగ్గుగనికి లేని సైట్ విజిట్ నిబంధన సింగరేణిలో అమలు చేస్తూ కాంట్రాక్టర్లను బెదిరిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి సంబంధించిన వారు టెండర్లను దక్కిం చుకుంటున్నారని ఆరోపించారు. సైట్ విజిట్ 2018 నుంచి 2024 వరకు అమల్లో ఉందని రాష్ట్రప్రభుత్వం తప్పుడు సమాచారం ఇస్తున్ననదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో మైనస్ టెండర్లు వస్తే రేవంత్ రెడ్డి పాలనలో ప్లస్ టెండర్లు ఖరారు చేస్తూ వేల కోట్ల సింగరేణి ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణి అవినీతి భాగోతంలో మంత్రులంగా పాత్రధారులేనని మండిపడ్డారు. పక్కా ఆధారాలతో గవర్నరు వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. గవర్నర్ స్పందించి సీబీఐ విచారణకు సిఫారస్సు చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ చేయని పక్షంలో కార్మిక పోరాటాలతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పనున్నట్లు హెచ్చరించారు. తేలుకుట్టిన దొంగలు రాష్ట్ర మంత్రులు రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు, పాలకులు బోచుకుంటున్నారని నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తున్నా. మంత్రులు ఎందుకు స్పందించటం లేదని నిల దిశారు. అవినీతిలో భాగస్వామ్యం ఉండటంతో మంత్రులు తేలుకుట్టిన దొంగల్లా వ్యవహ రిస్తున్నా రని కేటీఆర్ అన్నారు. 2025 లో సైట్ విజిట్ లేకుండా చేసినటెండర్లను రద్దుచేసి ఇప్పుడు కొత్త నిబంధనలు తీసుకు వచ్చింది. టెండర్ల సొమ్ము పెంచేందుకే అని కేటీఆర్ అన్నారు. దీనిపై ఆధారాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. 2025 జనవరిలో టెండర్లను పిలిస్తే పిలిస్తే మైనస్-7 శాతానికే పనిచేస్తామని (అంటే 100 రూపాయలకు ఎస్టిమేట్ చేస్తే 93 రూపాయలకే పనిచేస్తామని) కాంట్రాక్టు సంస్థలు ముందుకొచ్చాయని తెలిపారు. కొత్త నిబంధనలు పెట్టి 12 శాతం నిధులు పెంచారని వివరించారు. అంటే రూ.రూ.100 జరిగేపని పని రూ.112కు ఇచ్చారని వివరించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో రింగ్ మాస్టర్ సృజన్ రెడ్డి అనే వ్యక్తి ముఖ్యమంత్రి బావమరిది అవునా, కాదా అని మేం అడిగితే ఇంతవరకు సమాధానం లేదని చెప్పారు. సింగరేణికి చెందిన రూ.10 కోట్లతో ఫుడ్ బాల్ మ్యాచ్ నిర్వహించిన రేవంత్ రెడ్డి సర్కార్పై చర్యలు తీసుకోవాలని ఆయన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరారు. ఏ వయస్సులో చేయాల్సిన పనులు ఆ వయస్సులో చేయాలనే కనీస జ్ఞానం లేని సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో 1 విద్యను అభ్యసించడం వింతగా ఉందని ఎద్దేవా చేశారు.



### అరగంట పాటు చర్చించిన గవర్నర్

కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్కు చెందిన ప్రజాప్రతినిధులు మంగళ వారం లోక్ భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు, మాజీ మంత్రులు సవితా ఇంద్రారెడ్డి, కొప్పుల రాజ్యసభ సభ్యుడు వద్ద రాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు, ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి, వివేకా నంద. ఎమ్మెల్సీలు ఎల్. రవణ, దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు తదితర 31 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ భవన్ ముందు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జాబితాలో పేర్లు ఉన్న నాయకులను మాత్రమే లోక్ భవన్ లోకి పోలీసులు అనుమతించారు..

# 8 గంటలపాటు విచారణ

## సీఎంవో నుంచి ఫోన్ నంబర్లున్నచిట్టీలు మీరే పంపారా?

## ఎస్ఐబీలోని చాలామందితో నేరుగా ఎందుకు మాట్లాడారు?

## సంతోష్‌రావుపై సిట్ ప్రశ్నల వర్షం

## కేసీఆర్‌ను టార్గెట్ చేసుకుని ప్రశ్నలు




**హైదరాబాద్, జనవరి 27 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రస్తావనకు వచ్చిన 'పెద్దాయన' ఎవరు? అప్పటి సీఎం కేసీఆరేనా? మావోయిస్టుల పేరు చెప్పి.. రివ్యూ కమిటీ కళ్లకు గంతలు కట్టి.. వేలాది మంది రాజకీయ నేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయించి.. వారిపై నిఘా పెట్టించడం అంతా కేసీఆర్‌కు తెలిసే జరిగిందా? లేక కేసీఆర్ మాట అంటూ ఆయన పేరిట మీరే అధికారులకు ఫోన్లు చేశారా? ఎస్ఐబీ లేదా టాస్క్‌ఫోర్స్‌అధికారులను మీరు ఏయే విషయాల కోసం సంప్రదించేవారు? ఆనాటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, ఎస్ఐబీ చీఫ్‌ప్రభాకర్‌రావు పదవీ విరమణ పొందిన తరువాత.. వారి కొనసాగింపునకు ఆదేశాలు ఎలా వచ్చాయి? నాటి డీజీపీతో కేసీఆర్ ఆదేశాలంటూ మాట్లాడింది ఎవరు? అంటూ సిట్ అధికారులు.. బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌రావుపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం కేసీఆర్ సన్నిహితుడైన సంతోష్‌రావును వారు విచారించారు. మధ్యాహ్నం 3 గంటలకు సిట్‌కార్యాలయానికి వచ్చిన సంతోష్‌రావును రాత్రి 10.30 గంటల దాకా సుదీర్ఘంగా విచారించారు. ఆనాటి సీఎం కేసీఆర్ తరపున సంతోష్‌రావు అన్నీ తానై చక్రం తిప్పిన నేపథ్యంలో.. ఆయన నుంచి కీలక విషయాలు రాబట్టే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విచారణలో పూర్తిగా కేసీఆరే లక్ష్యంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు.. నాలుగు వైపుల నుంచి వచ్చిన ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. దీంతో ఇక తదుపరి నోటీసు కేసీఆర్‌కేనని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ఈలోపు వీలుంటే కవిత, ఆమె భర్త అనిల్‌కుమార్‌ను విచారించే అవకాశాలూ కనిపిస్తున్నాయి.

### సాక్ష్యాధారాలతో విచారణ..

ఫోన్ ట్యాపింగ్‌కు మూలమైన రాజకీయ కోణాలను బయటపెట్టే క్రమంలో సంతోష్‌రావు విచారణ ముఖ్యమైనదని సిట్ అధికారులు భావిస్తున్నారు. అందుకే అత్యంత పకడ్బందీగా, సాక్ష్యాధారాలతో సహా ఆయనను విచారించారు. నాటి సీఎంవోలో ఆదేశాలు ఇచ్చే విధానం, అధికారులకు నేరుగా ఫోన్లు చేయడం తదితర అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు తన వాంగ్మూలంలో పేర్కొన్న 'పెద్దాయన' విషయాన్ని, నిఘా పెట్టాల్సినవారి ఫోన్ నంబర్లు సీఎంవో ద్వారా కాగితపు చిట్టీల్లో తమకు అందేవన్న విషయాన్ని నిర్ధారించుకోవడానికి సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్దాయన అంటే కేసీఆర్ కదా! అంటూ సంతోష్‌రావును సూటిగా ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతోపాటు ఆనాటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు.. ఇంటెలిజెన్స్ విభాగం బాధ్యతలను కూడా చూసిన నేపథ్యంలో ఆయనకు నాటి ముఖ్యమంత్రి ఆదేశాలు ఎలా వెళ్లేవో తెలుసుకోవడానికి సిట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. అప్పట్లో కేసీఆర్‌ను ఎవరు కలవాలన్నా సంతోష్‌రావు అనుమతి ఉంటేనే సాధ్యపడేదన్న ప్రచారాన్ని గుర్తు చేస్తూ.. 'అంతా మీరే చక్కదిద్దారు కాబట్టి అసలు సంగతి చెబితే బాగుంటుంది' అంటూ సిట్ అధికారులు కొంత మెత్తగా మాట్లాడుతూనే.. కీలక సాక్ష్యాధారాలను, కొన్ని వాట్సాప్ చాట్లు, వాట్సాప్‌కాల్ డిటైల్స్‌ను ఆయన ముందు పెట్టి ఉక్కిరిబిక్కిరి చేశారని తెలుస్తోంది.

### కీలకం కానున్న సంతోష్ జవాబులు

ఇప్పటివరకు జరిగిన విచారణలో అనధికార ఫోన్ ట్యాపింగ్ ఎలా జరిగిందన్న విషయంపై సిట్ అధికారులు కొంత స్పష్టతకు వచ్చారు. అయితే ఈ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎలా వచ్చాయి? అన్నదానిపై స్పష్టత వచ్చేందుకు సంతోష్‌రావు సమాధానాలు కీలకం కానున్నాయని సీనియర్ పోలీసు అధికారులు అంటున్నారు. ఇందుకోసం.. ఈ కేసులో అరెస్టయిన పోలీసు అధికారులు రాధాకిషన్‌రావు, తిరుపతన్న, భుజంగరావు, ప్రణీత్‌రావుతోపాటు విచారణ ఎదుర్కొంటున్న ప్రభాకర్‌రావుతో.. సంతోష్‌రావు పలుమార్లు నేరుగా మాట్లాడిన విషయాలను సిట్ అధికారులు ప్రస్తావించినట్లు తెలిసింది. కింది స్థాయి పోలీసు అధికారులతో మాట్లాడాల్సిన అవసరమేంటని వారు ఆరా తీసినట్లు సమాచారం. ఈ క్రమంలో నాటి సీఎం కేసీఆర్ ఆదేశాలతో మీరు ఎస్ఐబీ లేదా టాస్క్‌ఫోర్స్ అధికారులను ఏయే విషయాల కోసం సంప్రదించేవారు? లేదా నాటి కమిషనర్‌కు, డీజీపీకి చెప్పి ఊరుకునేవారా? అంటూ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మొత్తంగా విచారణ అత్యధికంగా కేసీఆర్ చుట్టూనే తిరగడంతో అనేక ప్రశ్నలకు సంతోష్‌రావు సమాధానాలు ఇవ్వలేదని సమాచారం.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
బుధవారం 28 జనవరి 2026


# వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు

**బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు**



**న్యూఢిల్లీ :** ఐదురోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంఘలవారందేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు, వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్‌సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై జరిపిన చర్చలు ఫలించకపోవడంతో ఒక రోజు దేశవ్యాప్త సమ్మెకు దిగారు. సమ్మె కారణంగా దేశంలోని దాదాపు అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల శాఖలు మూసివేశారు. దీంతో బ్యాంకు ఖాతా దార్లకు పరిమిత సేవలు మాత్రమే ఇవాళ అందుబాటులో ఉన్నాయి.

ఫలితంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాపారులు, పెన్షనర్లు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

# ఏఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ

**ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్**



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

**నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం**

**సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ :** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ. 3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

**భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ**

**వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు**



**న్యూఢిల్లీ :** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు. ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**







**న్యూఢిల్లీ :** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

**నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు**

**పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్**



**న్యూఢిల్లీ :** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.



## తిలక్ వర్మపై రోహిత్ శర్మ ప్రశంసలు

ఏ టీమ్ నుంచైనా ఎక్కువ మంది సీనియర్ ప్లేయర్స్ రిటైర్ అయిపోతే కొంత బ్యాలెన్స్ తప్పుతుంది. కానీ ఇండియా టీ20 టీమ్‌కి ఆ సమస్య రాలేదు. రోహిత్, కోహ్లీ, జడేజా రిటైర్మెంట్ సమయానికి చాలా మంది యంగ్ ప్లేయర్స్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకున్నారు, స్టార్స్ ప్లేయర్స్‌గా ఎదిగారు. ఈ లిస్టులో యంగ్ సెన్సేషన్ తిలక్ వర్మ ఒకడు. ఈ తెలుగు కుర్రాడు చేజింగ్‌లో మాస్టర్ అనిపించుకున్నాడు. అతని మొత్తం యావరేజ్ 39.93, కానీ చేజింగ్‌లో 68.00గా ఉంది. 23 ఏళ్ల తిలక్.. ఛేజింగ్‌లో ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా ఇన్నింగ్స్‌ని ముందుకు తీసుకెళ్లి ఫినిష్ చేయడంలో టాప్ అని ప్రూవ్ చేశాడు. ఇండియా మాజీ కెప్టెన్, స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కూడా ఇదే మాట అన్నాడు. ఇండియన్ క్రికెట్ చాలా మంది గ్రేట్ ఛేజర్స్‌ని చూసింది. విరాట్ కోహ్లి చాలా సంవత్సరాలు ఈ బాధ్యతను మోశాడు. తిలక్ ఇప్పటికీ తన కెరీర్ ప్రారంభంలోనే ఉన్నాడు, కానీ అతను చూపిన ప్రభావం గొప్పది. తిలక్ ఆడిన ఇంటర్నేషనల్ టీ20లలో, చేజింగ్‌లో ఎనిమిది సార్లు నాటౌట్‌గా ఉన్నాడు, వీటిలో ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. మ్యాచ్ చేజారిపోతుందనుకున్న ప్రతిసారి తిలక్ ఇన్నింగ్స్ నిలబెట్టింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 166 పరుగులు చేయాలి, 116కే ఏకంగా 6 వికెట్లు కోల్పోయింది. తిలక్ 72 రన్స్ కొట్టి టీమ్‌ని గెలిపించాడు. 2025 ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన హై ప్రెజర్ మ్యాచ్‌లో భారత్ 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి తిలక్ కూల్‌గా ఆడుతూ ఛేజింగ్ ఫినిష్ చేశాడు. పరిస్థితి ఎంత కఠినంగా ఉంటే, తన ఆలోచన అంత క్లియర్‌గా ఉంటుందని తిలక్ నిరూపించాడు. తిలక్ మైండ్‌సెట్ గురించి టీమిండియా, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెన్‌గా మాట్లాడాడు. 2022లో తొలి ఐపీఎల్ సీజన్ నుంచి తిలక్ సెల్ఫ్ బిలీఫ్ చూపించాడని చెప్పాడు. తనను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందు పంపమని అడిగాడని, గేమ్ ఫినిష్ చేస్తానని హామీ ఇచ్చాడని పేర్కొన్నాడు. అవకాశం ఇచ్చినప్పుడు చేసి చూపించాడని కూడా తెలిపాడు. తిలక్ ఆత్మవిశ్వాసంతో మాట్లాడాడని, అహంకారం కొంచెం కూడా లేదని రోహిత్ చెప్పాడు. తన గేమ్ గురించి అతడికి ఫుల్ క్లారిటీ ఉందని, బాధ్యత తీసుకోవడానికి ఆకలితో ఉన్నాడని చెప్పాడు. ఆ ఆట్టిట్యూడ్ తిలక్‌లో అలానే ఉందన్నాడు. 'తిలక్ ఒక బిగ్-మ్యాచ్ ప్లేయర్. ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు నిలబడగల వ్యక్తి. పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్ ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్. వికెట్లు పడిపోతున్నాయి, క్రౌడ్ చాలా లౌడ్‌గా ఉంది. తిలక్ తన వయస్సుకు మించిన మెచ్యూరిటీతో అన్నీ హ్యాండిల్ చేశాడు.' అని రోహిత్ తెలిపాడు. తిలక్ ప్రస్తుతం సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియా - న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. కానీ 2026 టీ20 వరల్డ్ కప్ సమీపిస్తుండటంతో తిలక్ వర్మ రికవరీ అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. టీ20 టీమ్‌లో రెగ్యులర్ ప్లేయర్‌గా మారిన ఈ తెలుగబ్బాయి వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కచ్చితంగా ఉండాలని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

## ఐదుగురు యంగ్ గన్స్‌పైనే అందరి ఫోకస్



ప్రపంచ క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ అంటేనే ఒక హైవోల్టేజ్ ఎమోషన్. ముఖ్యంగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతుంటే ఆ క్రేజ్ వేరే లెవల్‌లో ఉంటుంది. రోహిత్, విరాట్, జడేజా వంటి దిగ్గజాలు తప్పుకున్నాక టీమ్‌ఇండియా ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో కుర్రాళ్లు దుమ్ములేపుతున్నారు. అయితే ఈసారి జరగబోయే 2026 మెగా టోర్నీలో కొందరు ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఇప్పటివరకు వరల్డ్ కప్ ఆడని ఆ ఐదుగురు యంగ్ గన్స్?పైనే అందరి ఫోకస్ పడింది. వీరంతా ఐపీఎల్, అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటికే తమ మార్కును చాటారు. ఇప్పుడు అతిపెద్ద వేదికపై తమ సత్తా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. పంజాబ్ నుంచి వచ్చిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ప్రస్తుతం టీమ్‌ఇండియాలో ఒక సెన్సేషన్. ఐసీసీ టీ20లో అతడిదే మొదటి ర్యాంక్. జింబాబ్వేపై సెంచరీ కొట్టినప్పటి నుంచి అభిషేక్ శర్మ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఇప్పటివరకు ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 1115 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ముఖ్యంగా 188పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియాకు మెరుపు ఆరంభాలు ఇవ్వడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించనున్నాడు. అమృత్‌సర్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు ఓపెనర్‌గా బరిలోకి దిగి భారీ స్కోర్లు సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వరల్డ్ కప్ వేదికపై ఈ యువ కెరటం ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చాలా కాలంగా జట్టులో ఉన్నా వాషింగ్టన్ సుందర్‌కు ఇది మొదటి టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కేవలం పవర్‌ప్లేలో బౌలింగ్ చేయడమే కాదు, అవసరమైనప్పుడు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలోనూ దిట్ట. 58 మ్యాచ్‌ల్లో 51 వికెట్లు తీసి ఎకానమీని కంట్రోల్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు సుందర్ తో వారిని కట్టడి చేస్తున్నారు. బ్యాటింగ్‌లో కూడా మునుపటి కంటే చాలా మెరుగయ్యాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి వేగంగా పరుగులు రాబట్టడంలో సుందర్ కీలకం కానున్నాడు. ఈ 26 ఏళ్ల ఆల్‌రౌండర్ తన అనుభవంతో ఇండియాకు రెండోసారి కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కీలక మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఇతనికి ఈ మెగా టోర్నీలో కలిసి వస్తుంది. రింకూ సింగ్ పేరు వింటేనే స్టేడియంలో అరుపులు వినిపిస్తాయి. గత వరల్డ్ కప్‌లో స్టాండ్‌బై ప్లేయర్‌గా వెళ్లిన రింకూ ఈసారి ఏకంగా మెయిన్ స్క్వాడ్‌లో చోటు సంపాదించాడు. 35 టీ20ల్లో 42 సగటుతో 550 పరుగులు చేయడం అంటే అది రింకూకే సాధ్యం. దాదాపు 162 స్ట్రైక్ రేట్‌తో చివర్లో వచ్చి మ్యాచ్‌లను ఫినిష్ చేయడంలో ఇతను మొనగాడు. అయితే జట్టులో ఆల్‌రౌండర్లకే ప్రాధాన్యత ఇస్తుండటంతో తుది జట్టులో అవకాశం రావడం కొంచెం కష్టమే అనిపిస్తోంది. కానీ గంభీర్, సూర్యకుమార్ ఈ 'లిటిల్ మాస్టర్' పై నమ్మకం ఉంచారు. ఒత్తిడిలో కూడా కూల్‌గా బ్యాటింగ్ చేసి సిక్సర్ల వర్షం కురిపించే రింకూ, ఇండియాకు మరో వరల్డ్ కప్ తెస్తాడనే నమ్మకం అందరిలో ఉంది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు తన హార్డ్ వర్క్‌తో ఈ స్థాయికి చేరుకున్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు రింకూ ఇచ్చే ఫినిషింగ్ టచ్ టీమ్‌ఇండియాకు వెన్నెముకగా మారుతుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుత ప్రదర్శన చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు వరల్డ్ కప్ స్టేజీపై మెరవబోతున్నాడు. గంభీర్ కోచింగ్‌లో రాటుదేలిన ఈ 24 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ 145 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరగలడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు తీసినా, ఎకానమీ విషయంలో కొంచెం మెరుగుపడాల్సి ఉంది. కానీ డెత్ ఓవర్లలో యార్కర్లు వేయడం, అవసరమైతే బ్యాటింగ్‌లో కూడా మెరుపులు మెరిపించడం ఇతని ప్రత్యేకత. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి సీనియర్ల నీడలో హర్షిత్ మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాడు. ఆరంభంలో కొంచెం వివాదాలు ఎదుర్కొన్నా, తన బౌలింగ్‌తోనే అందరి నోళ్లు మూయించాలని చూస్తున్నాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ ఈ లిస్టులో ఉండడం మరో హైలెట్. ఇటీవల వృషణాల సమస్య వల్ల సర్జరీ చేయించుకున్నా, వరల్డ్ కప్ నాటికి కోలుకుంటాడని అందరూ నమ్ముతున్నారు. సౌత్ ఆఫ్రికా గడ్డపై బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు కొట్టి తనలో ఎంత టాలెంట్ ఉందో ప్రపంచానికి చాటిచెప్పాడు. గతేడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్‌ఇండియా మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఒక నమ్మదగ్గ బ్యాటర్‌గా ఎదిగాడు. టెక్నిక్ పరంగానూ, మానసికంగానూ చాలా బలంగా ఉండే తిలక్, ఒత్తిడిలో కూడా పరుగులు రాబట్టగలడు. 20 జట్ల టోర్నమెంట్‌లో ఇండియాను గెలిపించడానికి తిలక్ వర్మ బ్యాట్ ఝులిపించడం చాలా అవసరం.

## దుమ్మురేపిన ముంబై ఇండియన్స్



వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఒక్కసారిగా ఢీలా పడింది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కొట్టిన దెబ్బకు విలవిలలాడుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడి డేంజర్ జోన్‌లో నిలిచింది. మరోవైపు ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ దుమ్మురేపింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ నాట్ సీవర్ బ్రంట్(57 మ్యాచ్‌ల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 100) విధ్వంసకర శతకంతో 15 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ముంబై ఓడించింది. ఈ గెలుపుతో లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో ఎదురైన మ్యాచ్‌కు ముంబై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నాట్ సీవర్ నాటు కొట్టుడుకు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 199 పరుగులు చేసింది. హేలీ మాథ్యూస్(39 బంతుల్లో 9 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(12 బంతుల్లో 20) దూకుడుగా ఆడింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ రెండు వికెట్లు తీయగా.. నదినే డీక్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీసారు. అనంతరం ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 184 పరుగులు చేసింది. రిచా ఘోష్(50 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 90) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. గ్రేస్ హ్యారీస్(15), స్మృతి మంధాన(6), జార్జియో వోల్(9), గౌతమి నాయక్(1) తీవ్రంగా నిరాశపర్చారు. రిచా ఘోష్‌కు అండగా ఒక్క బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ముంబై బౌలర్లలో హేలీ మాథ్యూస్(3/10) ఆర్‌సీబీ పతనాన్ని శాసించింది. షబ్నీమ్ ఇస్మాయిల్, అమెలియా కేర్ రెండేసి వికెట్లు తీయగా.. అమన్‌జోత్ కౌర్ ఒక వికెట్ తీసింది. వరుసగా 5 విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకున్న ఆర్‌సీబీ.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి నేరుగా ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పటికిప్పుడు ఆర్‌సీబీకి వచ్చిన ప్రమాదం ఏం లేదు. యూపీ వారియర్స్‌తో గురువారం జరిగే తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధిస్తే ఏ జట్టుతో సంబంధం లేకుండా ఆర్‌సీబీ ఫైనల్ చేరుతుంది. కానీ ఆ జట్టులో కూడా ఓడితే మాత్రం.. గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈ రెండు జట్లు తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే 10 పాయింట్స్‌తో నిలుస్తాయి. ఇప్పటికే ఆర్‌సీబీ 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అప్పుడు మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ రెండు జట్లతో పోలిస్తే ఆర్‌సీబీ రన్‌రేట్ మెరుగ్గా ఉంది. ఆఖరి మ్యాచ్‌లో ఓడినా రన్‌రేట్ కాపాడుకుంటే ఆర్‌సీబీకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కానీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓడితే ఆర్‌సీబీ ఆత్మ విశ్వాసం దెబ్బతిననుంది. ఆర్‌సీబీ తమకు అలవాటైన రీతిలోనే ఒక్క మ్యాచ్ ఓడితే వరుసగా చేతులెత్తేస్తోంది. ఫైనల్‌కు ముందు ఆత్మవిశ్వాసం పెరగాలంటే ఆఖరి మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలవాలి.

## న్యూజిలాండ్ జట్టులో ప్రక్షాళన

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు గడ్డు కాలం నడుస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇప్పటికే జరిగిన మొదటి మూడు మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడిపోయిన కివీస్, సిరీస్‌ను 0-3తో భారత్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో తమ జట్టును ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్న న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు, ఇద్దరు ఆటగాళ్లను జట్టు నుండి విడుదల చేసి, వారి స్థానంలో సీనియర్ ఆటగాళ్లను ఆహ్వానించింది. వచ్చే నెలలో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ మార్పులు అత్యంత ప్రాధాన్యతను సంతంతరించుకున్నాయి. భారత్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచుల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన వేగవంతమైన బౌలర్ క్రిస్టియన్ క్లార్క్ మరియు ఓపెనింగ్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్లను న్యూజిలాండ్ మేనేజ్‌మెంట్ జట్టు నుండి తప్పించింది. వీరిద్దరూ స్వదేశానికి తిరిగి వెళ్లనున్నారు. టీ20 ప్రపంచకప్‌కు ముందు జట్టు కలయికను సరిచూసుకోవడంలో భాగంగా యువ ఆటగాళ్లకు బదులు అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ భావిస్తున్నారు. సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచుల కోసం న్యూజిలాండ్ జట్టులోకి ముగ్గురు కీలక ఆటగాళ్లు వచ్చి చేరారు. జిమ్మీ నీషమ్: ఐపీఎల్, వివిధ దేశాల లీగ్ మ్యాచుల్లో ఆడిన అనుభవం ఉన్న నీషమ్, ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను తీసుకురానున్నాడు. లూకీ ఫెర్గూసన్: తన వేగంతో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల సామర్థ్యం ఫెర్గూసన్‌కు ఉంది. భారత పిచ్‌లపై అతనికి ఉన్న అవగాహన జట్టుకు కీలకం కానుంది. ఫిన్ అలెన్: దూకుడుకు మారుపేరు ఫిన్ అలెన్. అతడిని కివీస్ అభిషేక్ శర్మగా పేరు ఉంది. తిరువనంతపురంలో జరిగే ఐదో టీ20 నాటికి అతను అందుబాటులోకి వస్తాడని సమాచారం. అతడు తుది జట్టులోకి వస్తే కాన్వే బెంచ్ మీదకు వెళ్తాడు. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నారు.

ముఖ్యంగా గౌహతిలో జరిగిన మూడో టీ20లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే 68 పరుగులు చేసి కివీస్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా వరుసగా రెండు అర్ధ సెంచరీలు సాధించి ఫామ్‌లోకి రావడం భారత్‌కు పెద్ద సానుకూలాంశం. కేవలం 10 ఓవర్లలోనే 154 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్ తన అధికారాన్ని చాటుకుంది. వచ్చే ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు ముందు ఈ సిరీస్ రెండు జట్లకు చాలా ముఖ్యం. భారత్ అజేయంగా దూసుకుపోతుండగా, న్యూజిలాండ్ మాత్రం తన బలహీనతలను అధిగమించే ప్రయత్నంలో ఉంది. డెత్ ఓవర్లలో పరుగులను కట్టడి చేయలేకపోవడం కివీస్‌కు ప్రధాన సమస్యగా మారింది. ఇప్పుడు వచ్చిన సీనియర్ బౌలర్లు ఆ లోటును భర్తీ చేస్తారని మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది.

## టీ20 వరల్డ్‌కప్‌లో పాక్ భారీ ప్లాన్



టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై సందిగ్ధం వీడడం లేదు. ప్రపంచకప్‌లో పాల్గొనడంపై శుక్రవారం లేదా వచ్చే సోమవారం నాటికి తమ తుది నిర్ణయం ప్రకటిస్తామని పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ చెప్పినప్పటికీ, టీ20 వరల్డ్‌కప్‌ను లేదా భారత్‌తో జరిగే కీలక మ్యాచ్‌ను బహిష్కరించే అవకాశం దాయాది దేశానికి లేదని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవలే బంగ్లాదేశ్‌కు మద్దతుగా టీ20 ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామంటూ పాక్ బెదిరింపులకు దిగింది. అయితే ఈ దేశానికి ఆ ఛాన్స్ లేనట్లు తెలుస్తోంది. కాగా, టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనే విషయమై పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోమవారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఈ క్రమంలో అన్ని ఆప్షన్లను పాక్ ప్రధాని ముందుంచారు. "పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫలప్రదమైన సమావేశం జరిగింది. బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయనకు వివరించాను. అన్ని అవకాశాలనూ ఉపయోగించుకుని, సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం తీసుకుంటాం" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆ పోస్ట్‌కు కొన్ని గంటల ముందు, బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ వ్యవహరించిన తీరుకు ప్రతీకారంగా టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ జట్టు పాల్గొనడానికి ప్రభుత్వం అనుమతించే అవకాశం లేదని పాకిస్థాన్ మీడియాలో ప్రచారం జరిగింది. ఒకవేళ టోర్నీలో పాల్గొన్నా ఫిబ్రవరి 15న భారత్‌తో జరిగే గ్రూప్ ఏ మ్యాచ్‌ను పాక్ బహిష్కరించే అవకాశం ఉందని కథనాలు వచ్చాయి. అయితే తాజాగా వెలువడిన నివేదికల ప్రకారం, ఇలాంటి నిర్ణయాలు పీసీబీకి తీవ్ర నష్టాన్ని మిగిల్చే అవకాశం ఉంది. ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, పాకిస్థాన్‌పై కఠిన ఆంక్షలు విధించే అవకాశం ఉందని పీసీబీ వర్గాలకు ఐసీసీ స్పష్టమైన సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టోర్నీల నుంచి సస్పెన్షన్, ఆసియా కప్‌లో పాల్గొనే హక్కు కోల్పోవడం, పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడే ఆటగాళ్లకు విదేశీ లీగ్‌ల కోసం ఇచ్చే ఎన్‌ఓసీలను నిలిపివేయడం వంటి చర్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది. మరో వైపు, పాకిస్థాన్ మ్యాచ్‌లు తమకు అనుకూలంగా ఎంపిక చేసిన వేదికలోనే జరగనున్న నేపథ్యంలో, భారత్‌తో మ్యాచ్‌ను లేదా మొత్తం వరల్డ్ కప్‌ను బహిష్కరించడానికి సరైన కారణాలు లేవన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది. ఇక మరో కీలక అంశం ఏంటంటే ఒకవేళ పాకిస్థాన్ టోర్నీ నుంచి తప్పుకుంటే, బంగ్లాదేశ్‌ను మళ్లీ వరల్డ్ కప్‌కు పిలిచే అంశాన్ని ఐసీసీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అలా జరిగితే, బంగ్లాదేశ్ తమ మొదటి డిమాండ్ ప్రకారం శ్రీలంకలోనే అన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కుతుందని, ఇది లాజిస్టిక్‌గా కూడా పెద్ద సమస్య కాదని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7- మార్చి 8 వరకు జరగనుంది. అయితే ఈ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగింది. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ ఆడనుంది.



# ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి క్రేజీ అప్‌డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్ధలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

# పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

## మెగాస్టార్ వ్యాఖ్యలతో విభేదించిన గాయని చిన్మయి శ్రీపాద



చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవని చిరంజీవి చేసిన కామెంట్స్‌తో గాయని చిన్మయి శ్రీపాద విభేదించారు. ఇవి లేకుండా సినీ పరిశ్రమ లేదని ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాటంలే.. లొంగిపోవాలన్నది నిజమని చెప్పారు. పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇండస్ట్రీలో నిబద్ధత అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ సమస్య ఎక్కువగా ఉంది. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్త వారికి అవకాశాలు రావు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే వృత్తిపరమైన నిబద్ధత అనే అర్థం. కానీ, ఇండస్ట్రీలో మాత్రం దాని అర్థం వేరు. కొందరు పురుషులు ఈ పదాన్ని ఉపయోగించి మహిళల నుంచి ఏవేవో ఆశిస్తారు. గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇండస్ట్రీలో ఎదురైన చేదు అనుభవాలకు భయపడి ఈ రంగాన్నే వదిలివెళ్లిపోయింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంతోమంది ఇక్కడ వేదికలపై స్పీచ్‌లు ఇస్తూనే ఉన్నారని చిన్మయి తెలిపారు. తాను కూడా గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దాయన తనతో తప్పుగా ప్రవర్తించాడని అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి ఓ లెజెండ్ అని ఆమె అన్నారు. ఆయన తరంలో నటీనటులంతా ఒకరితో ఒకరు స్నేహభావంతో ఉండేవారని.. పరస్పరం గౌరవించుకునే వారని చెప్పారు. లెజెండ్‌లతో కలిసి వర్క్ చేసిన వారు కూడా తన దృష్టిలో గొప్పవారేనని చిన్మయి తెలిపారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్ మీట్‌లో చిరంజీవి ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. 'సినీ ఇండస్ట్రీ అద్దం లాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితమే వస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలి. ఇది గొప్ప ఇండస్ట్రీ. 'ఇక్కడ నెగెటివ్ పీపుల్ ఉంటారు. చేదు అనుభవాలు ఎదురవుతాయి' అనుకుంటే అది నీ తప్పిదం. నువ్వు నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరు. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు . నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు. అయితే చిరంజీవి వ్యాఖ్యలతో చిన్మయి విభేదించారు.

# విలనిజం పండించాలనుందన్న తరుణ్ భాస్కర్

## ఓంశాంతితో కల నెరవేరిందన్న ఈశా రెబ్బా



ప్రతినాయకుడిగానూ సత్తాచాటాలని ఉందని నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ అన్నారు. నటుడిగా కంటే డైరెక్టర్‌గా ఉండడమే తనకు ఇష్టమన్నారు తరుణ్ భాస్కర్. కానీ, జీవితంలో ఒక్కసారైనా పూర్తి నెగెటివ్ రోల్‌లో నటించాలనే కోరిక ఉందన్నారు. ఆయన, ఈషారెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడు. మళయాల మూవీ 'జయ జయ జయ జయహే' కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తరుణ్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఇకపోతే ఎప్పట్నుంచో తాను ఎదురు చూస్తున్న పాత్ర ఈ సినిమాతో దొరికిందని, దాంతో ఇందులోని శాంతి పాత్రని వందశాతం మనసుపెట్టి చేశానన్నారు ఈషారెబ్బా. స్వతహాగా తనకు యాక్షన్ ప్రధానమైన సినిమాలంటే ఇష్టమనీ, ఈ సినిమాలోని యాక్షన్ కోణం కూడా తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. అచ్చ తెలుగు కథానాయికైన ఈషారెబ్బా 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలో నటించారు. ఇందులో తరుణ్‌భాస్కర్ కథానాయకుడు. మంచి కథతో రూపొందిన సినిమా ఇది. అబ్బాయిలు, అమ్మాయిలు... అందరూ కనెక్ట్ అయ్యే బలమైన కథ. ఆలోచన రేకెత్తించే సందేశం ఉన్నా, అది కూడా హాస్యకోణంలోనే ఉండటం ఈ సినిమా ప్రత్యేకత. నేను శాంతి అనే యువతిగా కనిపిస్తా. కరోనా సమయంలో నేను నేర్చుకున్న మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఈ పాత్రకి బాగా పనికొచ్చిందన్నారు. గోదావరి నేపథ్యంలో సాగే ఈ కథలో పాత్రలన్నీ ఆ యాసలో మాట్లాడుతుంటాయి. నేను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా, మా అమ్మ తరఫు బంధువులంతా రాజమండ్రికి చెందినవారే. అక్కడికి పండగలప్పుడు వెళ్లి వచ్చేదాన్ని. దాంతో నాకు ఆ యాస మాట్లాడటం పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. తరుణ్‌భాస్కర్ మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుని డబ్బింగ్ చెప్పారు. సినిమాలో చెంపదెబ్బకు సంబంధించిన సన్నివేశాలు చాలానే ఉంటాయని ముందే తెలుసు. అయితే చట్నీ అంటిన చేత్తో కొట్టే సన్నివేశంలో నిజంగానే గట్టిగా కొట్టారు తరుణ్ భాస్కర్. సన్నివేశం పండాలని, చట్నీ ముఖానికి అంటుకోవాలని దర్శకుడు నిజంగానే కొట్టమన్నారట. ఆ సన్నివేశంలో కనిపించే నా కన్నీళ్లు నిజమైనవే. సన్నివేశం పూర్తయ్యాక నిజంగానే ఏడ్చేశానన్నారు.



## మేలో దేవర-2 షూటింగ్ మొదలు

# ఎన్టీఆర్ అభిమానులకు పండగవార్త

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. 'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు



# కొంటెగా కవ్విస్తున్న మీనాక్షి..

కాస్త గ్యాప్ దొరికితే చాలు సోషల్ మీడియాలో దూరిపోయే సెలబ్రిటీలు ఈమధ్య మరింత ఎక్కువైపోయారు. అందులో భాగంగానే సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ తో పాటు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొంతమంది లంగా ఓణీలలో.. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంక్రాంతి హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి కొంటెగా కవ్విస్తూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. ఎల్లో, మెరూన్ రెడ్ కాంబినేషన్లో ఉన్న లంగావోణీ ధరించిన ఈమె.. తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కొంటెగా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.." కొంచెం నాటీ..కొంచెం స్వీట్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం మీనాక్షి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె అందాన్ని చూసి అభిమానులు ముగ్ధులు అవుతున్నారు. అంతేకాదు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అద్భుతం అంటూ కొంతమంది కామెంట్లు చేస్తుండగా.. మరికొంతమంది నెటిజన్స్ మీనాక్షి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ పెడుతున్నారు. ఇంకొంతమంది మీనాక్షి మన ఇంటి అమ్మాయి అంటూ ఎవరికి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. మీనాక్షి మోడల్ గా తన కెరీర్ను ఆరంభించింది. 2018 లో మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్ నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది . ఇకపోతే ఈ సినిమా సమయంలోనే సుశాంత్ తో మంచి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్త అప్పుడప్పుడు కలిసి కనిపించే రేంజ్ కి వెళ్ళింది. అయితే ఇది చూసిన చాలామంది వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారని పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అంటూ వార్తలు రాగా.. ఇటీవల ఒక సినిమా ప్రమోషన్స్ లో భాగంగా స్పందించి రూమర్స్ కి చెక్ పెట్టింది మీనాక్షి. ఇకపోతే మీనాక్షి సంక్రాంతి హీరోయిన్ గా హ్యాట్రిక్ అందుకుంది. 2024 లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాలో హీరోయిన్గా నటించి మంచి విజయం అందుకుంది. ఇక 2025న మళ్లీ సంక్రాంతికి వెంకటేష్ తో అనిల్ రావిపూడి తెరకెక్కించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేసి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక ఈ ఏడాది సంక్రాంతికి కూడా సందడి చేసింది ఈ ముద్దుగుమ్మ. నవీన్ పోలిశెట్టి హీరోగా వచ్చిన అనగనగా ఒక రాజు సినిమాలో హీరోయిన్గా నటించి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అలా వరుసగా మూడు సంవత్సరాల పాటు సంక్రాంతికి వస్తూ మంచి విజయాలను అందుకొని.. సంక్రాంతికి హ్యాట్రిక్ కొట్టిన హీరోయిన్గా రికార్డు సృష్టించింది మీనాక్షి చౌదరి.

# వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు

వేసవి అవసరాల దృష్ట్యా తాగునీరు, పారిశుధ్య సేవలకు బలోపేతం



కరీంనగర్, జనతా న్యూస్, 27 జనవరి 2026 : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మరికొన్ని మున్సిపల్ వాహనాలను వినియోగంలోకి తీసుకొచ్చారు. మంగళవారం కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ వాహనాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తీసుకొచ్చారు. వీటి ద్వారా తాగునీటి సరఫరా, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు

ఒకరు మృతి, నలుగురికి గాయాలు.. గమ్యస్థానానికి చేరువలో ప్రమాదం






తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ వద్ద రాజీవ్ రహదారిపై మంగళ వారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి గాయాలు అయ్యాయి. ఎల్ఎండి మహాత్మనగర్ వద్ద లారీని తప్పించబోయి కారు చెట్టుకు ఢీకొట్టగా కనకమేడల అరుణ కుమారి (80) మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు గాయాలు అయ్యాయి. సిర్పూర్ కాగజ్ నగర్ కి చెందిన 10టీవీ రిపోర్టర్ కిరణ్ కుమార్ తో పాటు తల్లి అరుణ కుమారి, శ్రీదేవి, కల్యాణి అరుణ్ సాయి మహాత్మనగర్ లోని బంధువుల ఇంటికి సోమవారం రాత్రి బయలుదేరారు. మరో రెండు నిమిషాల్లో మహాత్మనగర్ లోని బంధువుల ఇంటికి చేరుకునే సమయంలోనే రాజీవ్ రహదారిపై లారీని తప్పించబోయి చెట్టును కారు ఢీకొట్టింది. ప్రమాదంలో ఐదుగురికి గాయాలు కాగా అర్ధ రాత్రి కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అరుణకుమారి మృతి చెందగా కిరణ్ కుమార్, శ్రీదేవి, కల్యాణి అరుణ్ సాయిలకు గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతురాలి అల్లుడు వెంకటేశ్వర రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎల్ఎండి ఎస్సై అన్వర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి నాయకులు



పెద్దపల్లి, జనతా న్యూస్, 27 జనవరి 2026 : పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటు చేసుకున్నాయి. 1వ వార్డు బందంపల్లి బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్, ప్రసాద్, కడారి తిరుపతి, దామోదరీ శ్రీనివాస్, కొలకాని రవి, నక్క శంకర్, చిట్టవేన మహేష్‌తో పాటు మరో 20 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈ చేరికలు మరింత తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### శాంతినగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

అనంతరం పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్ ప్రాంతంలో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్ 137/100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కేవీఏగా అదనపు కెపాసిటీ పెంచిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఏడీఈ, ఏఈలు, మాజీ కౌన్సిలర్లు, శాంతినగర్ కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తు

మూడు రోజుల పాటు ప్రక్రియ -- జనవరి 30 వరకు కొనసాగింపు



కరీంనగర్, జనతా న్యూస్, 27 జనవరి 2026 : కరీంనగర్ నగరంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పటిష్ట భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మూడు రోజుల పాటు కొనసాగి జనవరి 30 (శు క్రవారం) వరకు జరుగుతుందని ఆయన వెల్లడించారు. మంగళవారం నగరంలో భద్రతా ఏర్పాట్లపై మీడియాకు వివరాలు వెల్లడించిన ఆయన, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని రెండు భవనాల్లో మొత్తం 15 గదులను నామినేషన్ల స్వీకరణ కోసం కేటాయించారు. ఇందుకు 33 మంది రిటర్నింగ్ అధికారులను నియమించగా, ప్రతి గది వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రాల నుంచి 100 మీటర్ల పరిధిలో కఠినమైన యాక్సెస్ కంట్రోల్ అమలు చేయనున్నారు. ఈ పరిధిలో అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే ప్రవేశ అనుమతి ఉంటుంది. భద్రతా చర్యల్లో భాగంగా భవనాల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ప్రమాదకర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మంటలు అంటుకునే వస్తువులు (ఫ్లామబుల్ ఐటెమ్స్)తో పాటు ఇతర అనధికారిక వస్తువులను నామినేషన్ కేంద్రాల్లోకి తీసుకురావడంపై కఠిన నిషేధం విధించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 25 నుంచి 30 శాతం వరకు సమస్యాత్మక (క్రిటికల్) పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అదనపు బలగాలను మోహరించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లతో కలిసి నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన భవనాలు, గదులను మంగళవారం పరిశీలించారు.

# రెండేళ్లలో కరీంనగర్‌కు అభివృద్ధి శూన్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు



కరీంనగర్, జనతా న్యూస్ ఎ 27 జనవరి 2026 : గత రెండేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఒక్క రూపాయి కూడా అభివృద్ధి నిధులు తీసుకురాలేదని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధిని తమదైనట్లు చెప్పుకుంటూ ఫోటోలు దిగడం తప్ప, వాస్తవ అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు. మంగళవారం కరీంనగర్ నగరంలోని 9వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, స్థానిక మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పొందారు. కోతి బొమ్మ చౌరస్తా నుంచి డివిజన్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో జై కేసీఆర్, జై బిఆర్ఎస్, కారు గుర్తుకు ఓటేద్దాం అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పాలనలో తెలంగాణ రాష్ట్రం 40--50 ఏళ్లుగా దరిద్రాన్ని అనుభవించిందన్నారు. ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఏ విధమైన అభివృద్ధి తీసుకురాలేదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన 10 ఏళ్ల అభివృద్ధిని, ఈ రెండేళ్ల పాలనలో జరిగిన విధ్వంసంతో ప్రజలు పోల్చి చూడాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మారుమూల ప్రాంతాల వరకూ అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. నగరాభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్□కే ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్ల దరిద్రానికి స్వాగతం పలికినట్టేనని వ్యాఖ్యానించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని విమర్శించారు. కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, ఆడబిడ్డలకు స్కూటీ, రూ.2,500 భృతి వంటి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రెండు ఏళ్లలో చేయని అభివృద్ధిని మూడేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడితే నగరాన్ని అన్ని విధాల మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగాయి. 11వ డివిజన్‌కు చెందిన తోట మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్, వారి సతీమణి లావణ్యతో పాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే 42వ డివిజన్‌కు చెందిన అజయ్ పటేల్ తమ అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం వారి నివాసంలో జరిగింది. ఇక 21వ డివిజన్ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి ముదుంబై కార్తీక్ బీజేపీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, 9వ డివిజన్ అభ్యర్థి జంగిలి లత -- ఐలేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు మర్రి భావన -- సతీష్, దిండిగాల మహేష్, గందె మాధవి -- మహేష్, నలువాల రవీందర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ నాయకులు సతీష్, మీడిదొడ్డి నవీన్, మీర్ సౌకత్ అలీ, నవాజ్ హుస్సేన్, సూర్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# 28న ముంజంపల్లికి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ రాక

ఉపాధి కార్మికులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న కాంగ్రెస్ నేతలు



కరీంనగర్, జనతా న్యూస్, 27 జనవరి 2026 : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు. మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో నిర్వహించనున్న ఉపాధి కార్మికులతో ముఖాముఖి కార్యక్రమంలో వారు పాల్గొననున్నట్లు టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పథకం పేరులో మార్పు చేయడం, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# కరీంనగర్‌లో వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

## పాత మార్కెట్ రోడ్డులో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు





కరీంనగర్, జనతా న్యూస్ , 27 జనవరి 2026 : కరీంనగర్ నగరంలోని పాత మార్కెట్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సంప్రదాయంగా అందిస్తున్న పట్టు వస్త్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి సమర్పించారు.

భక్తుల మంత్రోచ్చారణలు, వేదపఠనాల నడుమ కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో లోక్ నాథ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీవో మహేష్, ఆలయ ఈవోతో పాటు ఇతర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని దర్శించుకొని పుణ్యఫలాలు పొందారు.





# వేములవాడలో రాజరాజేశ్వర స్వామి దర్శనం

**అభివృద్ధి పనులపై**
**మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష**

**మున్సిపల్ ఎన్నికలు, ప్రభుత్వ పథకాలపై**
**మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు**



వేములవాడ, జనతా న్యూస్ ఎ 27 జనవరి 2026 :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆరా తీశారు. తదుపరి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అనివార్య కారణాల వల్ల 10 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగడం లేదన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి సగటున 3,500 ఇందిరమ్మ ఇళ్లను



మంజూరు చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. పేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలులో ఉందని, దీనివల్ల ప్రభుత్వం రూ.9 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా కల్పించిందని తెలిపారు. రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నవడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. జాబ్ క్యాలండర్ ద్వారా ఉద్యోగ భర్తీ వేగంగా జరుగుతోందన్నారు. తెలంగాణ విజన్ 2047 ప్రణాళిక ద్వారా గ్రామీణ, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రతిపక్షాలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. వేములవాడ బస్ స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. చందుర్తి బస్ స్టాండ్ కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాల తొలగింపు ఉండదని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో డీలిమిటేషన్ అనంతరం సరిహద్దులపై నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి

**ఒకే నెలలో 27 మోటార్ల చోరీతో రైతుల్లో ఆందోళన**

**బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్**



రామడుగు, జనతా న్యూస్, 27 జనవరి 2026 : అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధిత రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం రైతు నాయకుడు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి, దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు సేకరించారు. అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె. రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. దొంగలను కేవలం "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు దొంగిలించిన రాగి, అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై హిస్టరీషీట్లు తెరవాలని, మోటార్ల దొంగతనాలను వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ మొదలుకొని చొప్పదండి, జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్‌జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలు (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అరకొర సాయం

**సకాలంలో చెల్లించని బోనస్**

**ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల**

**నిజామాబాద్,జనవరి27 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు. . కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది. ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్దతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు

కరీంనగర్, జనతా న్యూస్, 27 జనవరి 2026 : కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్ఓఎఫ్ నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండటం ఎంతో అవసరమని, ఈ భాష ద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నిరంతర సాధనతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు: సైదా ఝూన్ జహాన్ (5వ తరగతి), సిహెచ్ ప్రజ్ఞసాయి (6వ తరగతి), పి. శాన్వి (6వ తరగతి), ఎస్. విశాల్ (6వ తరగతి), ఆయేషా (7వ తరగతి), ఏ. అక్షయగ్న రెడ్డి (7వ తరగతి), మొహమ్మద్ అబ్దుల్ అర్హామ్ (7వ తరగతి), సిహెచ్ విఘ్నేష్ (8వ తరగతి), పి. శృతి సాగర్ (8వ తరగతి). విజేతలకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com